క్లుప్తంగా

రిటైర్డ్ ఉపాధ్యాయులకు సన్మానం



రిటైర్డ్ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సంఘం సభ్యులు

భానుపురి (సూర్యాపేట) : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో సోమవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరుగురు రిటైర్డ్ ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.రాంరెడ్డి, జిల్లా అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, కోశాధికారి అమిద్ ఖాన్, మండల కార్యదర్శి నాగేశ్వరరావు, కోశాధికారి విద్యాసాగర్, లచ్చిరెడ్డి పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

తిరుమలగిరి (తుంగతుర్తి): తిరుమలగిరి మండల పరిషత్ కార్యాలయానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి వడ్లకొండ యాకయ్య ఇటీవల మరణించారు. మృతుని కుటుంబ సభ్యులను సోమవారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ పరామర్శించారు. ఈ యాకయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు వై.నరేష్, పట్టణ అధ్యక్షుడు పేరాల వీరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ జెమ్మిలాల్, నాయకులు మూల అశోక్‌రెడ్డి, కందుకూరి లక్ష్మయ్య, నాయిని కృష్ణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

అర్వపల్లి : మండల పరిధిలోని అడివెంల క్రాస్‌రోడ్డుకు చెందిన మేడబోయిన చంద్రమ్మ ఇటీవల మృతి చెందగా రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డాక్టర్ బోయలపల్లి రేఖ సోమవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు మడ్డి పద్మ, కొమ్మనబోయిన వెంకన్న, వజ్జె రవి, సైదులు, రమేష్, యాదయ్య, నాగార్జున, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

వీడిన గ్రహణం.. తెరుచుకున్న ఆలయాలు

అర్వపల్లి : చంద్రగ్రహణం సందర్భంగా ఆదివారం సాయంత్రం మూతపడిన అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి దేవాలయం, తిమ్మాపురంలోని సూర్యక్షేత్రం సోమవారం ఉదయం తెరుచుకున్నాయి. సంప్రోక్షణ అనంతరం అర్చనలు చేసి దర్శనాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణతో మాలలకు అన్యాయం

తిరుమలగిరి (తుంగతుర్తి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణతో మాలలకు తీవ్ర అన్యాయం చేసిందని, జీవో 99 రద్దు చేయాలని మాల మహానాడు జిల్లా కోకన్వీనర్ గంట యాకూబ్ అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి నేపథ్యంలో స్థానిక పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోస్టర్ విధానంలో 22 నుంచి 16కు తగ్గించాలన్నారు. అరెస్టు అయిన వారిలో నియోజకవర్గ కన్వీనర్ చింతపల్లి శేఖర్, మండల శాఖ అధ్యక్షుడు గంట సందీప్, ఉదయ్ ఉన్నారు.

ముసాయిదా ఓటరు జాబితాపై సమీక్ష

నాగారం : ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నిక ముసాయిదా ఓటరు జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని ఎంపీడీవో మారయ్య కోరారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ముసాయిదా ఓటరు జాబితాపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయ నాయకులు పార్టీలకు అతీతంగా ముసాయిదా ఓటరు జాబితా సవరణకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఓటరు జాబితాపై సమావేశం

అర్వపల్లి: స్థానిక సంస్థల ఎన్నికల ముసాయిదా ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాలపై సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో అధికారులు సమావేశం నిర్వహించారు. వీటిపై ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా తెలియజేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ గోపి, సూపరింటెండెంట్ రామకృష్ణ, కార్యదర్శులు, వివిధ పార్టీల బాధ్యులు పాల్గొన్నారు.

అభ్యంతరాలపై సమావేశం

పెన్‌పహాడ్ : పోలింగ్ బూత్‌లు, ముసాయిదా ఓటరు జాబితాపై అభ్యంతరాలపై సోమవారం మండల స్థాయి అఖిలపక్ష నాయకులతో మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ జానయ్య మాట్లాడుతూ పోలింగ్ బూత్‌లపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీఓ రాజేశ్వర్, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఎం మండల అధ్యక్షులు యుగేందర్, మధు, గుంజా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రశంసాపత్రాల సృష్టిలో అందెవేసిన చేయి

- 35 సంవత్సరాలుగా విశిష్ట సేవలు
- ప్రముఖుల ప్రశంసలు అందుకుంటున్న రిటైర్డ్ ఉపాధ్యాయుడు గుండా రమేష్

సూర్యాపేట : శిలలను సైతం కరిగించే శక్తి సంగీతానికి ఉంటుందంటారు.. మరి మనస్సులను కదిలించే సామర్థ్యం కవిత్వానికి ఉందనేది సాహితీప్రియుల భావన. ఉదాత్త వ్యక్తుల జీవితపు పుటలను తిరగేసి, అభినందన పత్ర రూపంలో సృష్టిస్తున్నారు సూర్యాపేట పట్టణానికి చెందిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, విశ్రాంత ఉపాధ్యాయుడు గుండా రమేష్.

బోధనతోపాటు తన కలం ద్వారా విశిష్ట రీతిలో రచనలను సృష్టిస్తున్నారు రమేష్. బహుముఖ రీతులతో సాంస్కృతిక కార్యక్రమాల వ్యవహర్తగా, స్వచ్ఛంద సంస్థల సారథిగా సేవలతోపాటు, 35 సంవత్సరాలుగా ఒక సత్సంగం, ఆధ్యాత్మిక సదస్సు, ప్రవచన వేదిక, ప్రభుత్వ సంక్షేమ పథకాల సభా కార్యక్రమాల సమన్వయకర్తగా తన వాక్ ప్రవాహంతో ఆహుతులను సమ్మోహితులను చేస్తూ సామాజిక సేవలందిస్తున్నారు.



గుండా రమేష్ రచించిన ప్రశంసా పత్రం

500 వరకు రూపకల్పన

రమేష్ రూపకల్పన చేసిన వివిధ రంగాల ప్రముఖుల ప్రశంసాపత్రాలు అభినందనలు అందుకున్నాయి. విశ్రాంత గురువే అయినా సామాజిక స్పృహతో బహుముఖ ప్రజ్ఞాశాలిగా సేవలందిస్తున్నారు రమేష్. పలు రంగాల్లో సుప్రసిద్ధులైన వ్యక్తుల ప్రశంసాపత్రాల రూపకల్పనలో ఇప్పటి వరకు 500 వరకు పూర్తిచేశారు రమేష్. సేవాభావంతో వృత్తికి అంకితమైన గొప్ప వ్యక్తులకు తన వైవిధ్య రచనల ద్వారా వారిని ఆనందపరచడమే అభిమతమని రమేష్ తెలిపారు.

వాటర్‌ప్లాంట్ ఏర్పాటు అభినందనీయం

- రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ‌న్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి

పెన్‌పహాడ్ : రక్షిత మంచినీరు అందించేందుకు వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. సోమవారం పెన్‌పహాడ్ మండలం పొట్లపహాడ్ గ్రామంలో కోహెన్స్ లైఫ్‌సైన్స్ అందించిన రూ.12లక్షల ఆర్థిక సహకారంతో అఖిల్‌రెడ్డి ఫౌండేషన్ నిర్మించిన నీటి శుద్ధి ప్లాంట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కోహెన్స్ సంస్థ పేద ప్రజల కోసం చేస్తున్న సేవలు మరువలేనివన్నారు. అనంతరం స్థలదాతలు యగ్గడి సత్యమయ్య–నీలమ్మలను రమేష్‌రెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోహెన్స్ సంస్థ హెచ్‌ఆర్ వెంకటరమణ, యడవెల్లి అఖిల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, డాక్టర్ పూర రామ్మూర్తి, ధరావత్ వెంకన్న, షఫీఉల్లా, సూదిరెడ్డి సత్యనారాయణరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, పిల్లల రమేష్‌నాయుడు, ఉపేందర్, జ్యోతికర్ణాకర్, వెలుగు వెంకన్న, నిమ్మల వెంకన్న, పిచ్చయ్య, ఎడ్ల వీరమల్లు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న పటేల్ రమేష్‌రెడ్డి

బతుకమ్మ చీరలు ఇవ్వాలని ధర్నా



తుంగతుర్తిలో ధర్నా చేస్తున్న మహిళలు, బీఆర్ఎస్ నాయకులు

తుంగతుర్తి : మహిళలకు బతుకమ్మ చీరలు ఇవ్వాలని బీఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు తునికి లక్ష్మి డిమాండ్ చేశారు. సోమవారం తుంగతుర్తి మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మహిళకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ.2,500 ఆర్థికసాయం, కల్యాణలక్ష్మి కింద తులం బంగారం ఇవ్వాలని అన్నారు. ఏడాదికి రూ.12వేల ఆత్మీయ భరోసా, కళాశాలల్లో చదువుతున్న ఆడపిల్లలకు స్కూటీలు ఇవ్వాలన్నారు. ఈ ధర్నాలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, బీఆర్ఎస్ మహిళలు నాయకురాలు తాటికొండ సోమలక్ష్మి, పులుసు ఇందిరమ్మ, పోలెపాక ఉపేంద్ర, గుగులోతు కాంతమ్మ, బొంకూరి విమల, రేగటి మంజుల, ఆకారపు మంజుల, గుండగాని రాములు గౌడ్, తునికి సాయిలు, మట్టిపెల్లి శ్రీశైలం, కడారి దాసు, గుడిపాటి వీరయ్య, గుండగాని దుర్గయ్య, సోమేష్, నరేష్ నాయక్, వీరోజీ నాయక్, రాములు నాయక్, గునిగంటి యాదగిరి, పుణ్యనాయక్, మహిళలు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక

తుంగతుర్తి : ప్రధాని మోదీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీల కార్యకర్తలు బీజేపీలో చేరుతున్నారని బీజేపీ రాష్ట్ర నాయకుడు సంకినేని రవీందర్‌రావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని కరివిరాల గ్రామంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నుంచి పలువురు బీజేపీలో చేరారు. వారికి ఆయన కాషాయ శాలువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. వెలుగు సోమయ్య, వెలుగు నరసయ్య, వెలుగు శ్రీకాంత్, వెలుగు మధుసూదన్, వెంకన్నలతో పాటు సుమారు 100మంది పైగా బీజేపీలో చేరారని తెలిపారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా, పార్టీ మండల అధ్యక్షుడు నారాయణదాసు నాగరాజు, ఎల్లబోయిన భిక్షం, పూసపల్లి శ్రీనివాస్, గాజుల మహేందర్, ఉప్పుల లింగయ్య, పెండెం యాదగిరి, నెల్లూరి ప్రకాష్, బోనగిరి రాజు, వెలుగు లోకేష్, మోర రాజశేఖర్, కుక్కల వీరేష్, కుక్కల నాగరాజు, వెలుగు మురళి, శాగంటి వినోద్, శాగంటి చంటి, వెలుగు మధు, వెలుగు వెంకన్న, వెలుగు భీమయ్య, దిలీప్ పాల్గొన్నారు.



బీజేపీలో చేరుతున్న నాయకులు

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు పంపిణీ చేయాలి

సూర్యాపేట అర్బన్ : జిల్లా కేంద్రంలో నిర్మాణ పూర్తియి ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం సూర్యాపేట మున్సిపల్, తహసీల్దార్ కార్యాలయాల ఎదుట వేర్వేరుగా ధర్నాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాలను ఆయా కార్యాలయాల్లో అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఆ పార్టీ నాయకులు చెరుకు ఏకలక్ష్మి, మేకనబోయిన శేఖర్, కొప్పుల రజిత, ఎలుగూరి గోవిందు, మద్దెల జ్యోతి, పిండిగ నాగమణి, చిట్లింకి యాదగిరి, మేరెడ్డి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

తిరుమలగిరి (తుంగతుర్తి): తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతులు కల్పించాలని, అర్హత కలిగిన వారందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు డిమాండ్ చేశారు. సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావొస్తున్నా కొత్తగా వృద్ధాప్య, వితంతు పెన్షన్లు ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఉప్పలయ్య, నాయకులు లక్ష్మి, లింగయ్య, సోమయ్య, యాకయ్య పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

తిరుమలగిరి (తుంగతుర్తి) : పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ప్రగతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎర్ర నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తెలంగాణ చౌరస్తాలో మానవహారం నిర్వహించారు. గత పాలకుల నుంచి ఇప్పటి ప్రభుత్వం వరకు స్కాలర్‌షిప్‌లు విడుదల చేయకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. స్కాలర్‌షిప్‌లు రాక విద్యార్థులు పైచదువులకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు కొమురయ్య, నర్సయ్య, నరోత్తమ్‌రెడ్డి, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.



తిరుమలగిరిలో నిరసన వ్యక్తం చేస్తున్న కళాశాల యాజమాన్యం, విద్యార్థులు

రామలింగేశ్వరుడి సన్నిధిలో జడ్జి పూజలు

చివ్వెంల : సూర్యాపేట పట్టణంలోని విద్యానగర్‌లో గల శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయాన్ని సోమవారం జిల్లా కోర్టు జూనియర్ సివిల్ జడ్జి నాగ అపూర్వ రవళి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమెకు ఆలయ పూజారి సతీష్ తీర్థ ప్రసాదాలు అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త అనంతుల ప్రసాద్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న జడ్జి అపూర్వ రవళి

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

సూర్యాపేటటౌన్ : ప్రపంచ అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో జెడ్పీ బాలుర పాఠశాలకు చెందిన విద్యార్థిని వి.శృతి ప్రథమ, జిల్లాపరిషత్ బాలికల పాఠశాలకు చెందిన భవ్యశ్రీ ద్వితీయ, పోస్టర్ మేకింగ్ పోటీలో ప్రభుత్వ నం 2 పాఠశాలకు చెందిన సామేలు ప్రథమ స్థానంలో నిలవగా తదితర పోటీల్లోనూ విద్యార్థులు గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి వై.రాంబాబు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఉదయశ్రీ, ఉపాధ్యాయుడు అంకతి వెంకన్న పాల్గొన్నారు.



విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న సెక్టోరియల్ అధికారి రాంబాబు, హెచ్‌ఎం ఉదయశ్రీ

వికలాంగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

ఆత్మకూర్(ఎస్) : వికలాంగులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి (బీవీహెచ్‌పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు. సోమవారం ఆత్మకూర్(ఎస్) మండలం కందగట్ల గ్రామంలో ఆ సంఘం జెండా గద్దెను ఆవిష్కరించి మాట్లాడారు. వికలాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను గుర్తించి వెంటనే భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈదయ్య, శివకుమార్, గోగుల పద్మారెడ్డి, భువనగిరి భద్రయ్య, ఆరూరి బాబు, సైదులు, మధు యాదవ్, సురేష్ పాల్గొన్నారు.

బ్లాక్‌లో యూరియా విక్రయిస్తే చర్యలు తీసుకోవాలి



సూర్యాపేట అర్బన్ : నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు



తుంగతుర్తి : యూరియా కోసం బారులుదీరిన రైతులు

సూర్యాపేట అర్బన్ : రాష్ట్రంలో రైతులకు యూరియా కొరత లేకుండా ప్రభుత్వాలు తక్షణమే చర్యలు తీసుకోవాలని, బ్లాక్ మార్కెట్‌లో యూరియాను అమ్ముతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో సూర్యాపేట కొత్త బస్టాండ్ దగ్గర సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి రావాల్సిన యూరియాని యుద్ధ ప్రాతిపదికన పంపించి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కారింగుల వెంకన్న, పీఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్ర అఖిల్ కుమార్, టీయూసీఐ జిల్లా అధ్యక్షులు గొడ్డలి నర్సయ్య, దళిత బహుజన మహాసభ రాష్ట్ర నాయకులు వెంకట్ యాదవ్,పార్టీ పట్టణ కార్యదర్శి ఎస్కే గులాం హుస్సేన్, పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు మారసాని చంద్రకళ, పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు కట్ట రమేష్, టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి గోగుల వీరబాబు, పీఓడబ్ల్యూ జిల్లా కోశాధికారి జయమ్మ, పుప్పాల అంజయ్య,నారాయణ, గుండగాని రేణుక, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

యూరియా పంపిణీలో ప్రభుత్వాలు విఫలం

అర్వపల్లి: రైతులకు యూరియా పంపిణీ చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు పోలెబోయిన కిరణ్, సీపీఎం మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, పూలే–అంబేద్కర్ ఆశయ పోరాటసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఈదురు వీర పాపయ్య ఆరోపించారు. యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వాలు పట్టించుకోకపోవడాన్ని ఖండిస్తూ సోమవారం అర్వపల్లిలోని పీఏసీఎస్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్షణమే రైతులకు సరిపడా యూరియాను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు కుంభం వెంకన్న, బట్టమేకల రాంమల్లు, సంతు, లక్ష్మణ్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : యూరియా కోసం రైతులు నానా అవస్థలు పడక తప్పడం లేదు. సోమవారం యూరియా వస్తుందని తెలియడంతో వేకువ జాము నుంచి రైతులు తుంగతుర్తి లోని రైతు సేవా సహకార సంఘం చేరుకొని క్యూలో నిలుచున్నారు . కొందరు రైతులు తమ పనులను వదులుకొని యూరియా కోసం వేచి ఉంటున్నారు . ప్రభుత్వం రైతుల కోసం యూరియాను తెప్పించి అందుబాటులో ఉంచాలని రైతులకు కోరుతున్నారు.

యూరియా కొరతను తీర్చాలి

పెన్‌పహాడ్: రైతులకు యూరియా కొరతను తీర్చాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు కోరారు. సోమవారం పెన్‌పహాడ్ మండల పరిధిలోని చెట్లముకుందాపురంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు కొండమీది రాములు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వెంకటేశ్వర్లు మాట్లాడారు. సీపీఎం పోరుబాటలో భాగంగా వారం రోజులుగా ప్రజా సమస్యలపై అధ్యయనం చేశామన్నారు. ఈ నెల 10న పెన్‌పహాడ్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామన్నారు. 29 గ్రామ పంచాయతీల్లో అంతర్గతరోడ్లు గుంతమలయమై ప్రజల రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. యూరియా సరిపడా సరఫరా లేక రైతులు రోజుల తరబడి సహకార సంఘాల వద్ద పడిగాపులు కాస్తున్నారని తెలిపారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి గుంజా వెంకటేశ్వర్లు, సీపీఎం మండల నాయకులు రణపంగ కృష్ణ, గుర్రం గోపాల్‌రెడ్డి, నెమ్మాది అడివయ్య, ఇరుగు రమేష్, పీరయ్య, లక్ష్మయ్య, బుచ్చిరాములు, పిచ్చమ్మ పాల్గొన్నారు.

రైతులకు తప్పని యూరియా తిప్పలు

మద్దిరాల : యూరియా కోసం రైతులు నానా తిప్పలు పడుతున్నారు. సోమవారం మద్దిరాల మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం, పీఏసీఎస్ కార్యాలయానికి యూరియా రావడంతో రైతులు తెలవారుజాము నుంచి క్యూకట్టారు. కొందరికి మాత్రమే యూరియా దొరకగా మిగతా వారు నిరాశతో వెనుదిరిగారు.



అర్వపల్లి: అర్వపల్లి పీఏసీఎస్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు



మద్దిరాల : పీఏసీఎస్ వద్ద క్యూకట్టిన రైతులు

రాష్ట్ర, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

అర్వపల్లి : తిమ్మాపురం జెడ్పీహెచ్ఎస్ హెచ్‌ఎం, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు కుంభం ప్రభాకర్‌ను, కాసర్లపహాడ్ జెడ్పీహెచ్ఎస్‌లో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు దండుగుల యల్లయ్యను ఆయా పాఠశాలలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఆయా కార్యక్రమాలలో హెచ్‌ఎం నర్సింహచారి, చైర్‌పర్సన్ నూర్జహాన్, పీఎస్ హెచ్‌ఎం డి.యాదగిరి, పీపీఎల్ రాష్ట్ర అధ్యక్షుడు మచ్చ నర్సయ్య, ఉపాధ్యాయులు నాగరాజు, వెంకటేశ్వర్లు, సీమ, వైవి.రావు, యాదగిరి, భూపతి శ్రీనివాస్‌గౌడ్, పుష్పలత, రమేష్, సీహెచ్.ధర్మయ్య, ధనమూర్తి, గ్రామస్తులు పాల్గొన్నారు.



తిమ్మాపురం జెడ్పీహెచ్ఎస్ హెచ్‌ఎం ప్రభాకర్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

అక్షరాస్యత దినోత్సవ ర్యాలీ

తిరుమలగిరి (తుంగతుర్తి) : అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల విద్యా వనరుల కేంద్రంలో ఉల్లాస్ కార్యక్రమంపై ఒక్కరోజు శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శాంతయ్య, జిల్లా కోఆర్డినేటర్ నర్సింహారెడ్డి, ఎంపీడీవో లాజర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఏపీఎం లక్ష్మి, అశోక్‌రెడ్డి, వాసవి పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

మద్దిరాల : కుంటపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎండి ఫెరోజ్, ఉపాధ్యాయురాలు పి.కల్పనను మాజీ సర్పంచ్ కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయుడు కె.సురేందర్‌రెడ్డి, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు దుగ్యాల రవీందర్‌రావు, ప్రధాన కార్యదర్శి రేసు వెంకన్న, కోశాధికారి వెంకన్న, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎస్.కవితారెడ్డి, పాల్గొన్నారు.

ప్రజావాణిని వినియోగించుకోవాలి

అర్వపల్లి: తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ బాషపాక శ్రీకాంత్ కోరారు. సోమవారం అర్వపల్లి తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గోపి, సూపరింటెండెంట్ రామకృష్ణ, ఏపీఎం రాంబాబు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఏఎన్‌ఎంలపై పనిఒత్తిడి

భానుపురి (సూర్యాపేట) : నేషనల్ హెల్త్ మిషన్‌లో పనిచేస్తున్న ఏఎన్‌ఎంలపై మొబైల్ అప్లికేషన్ యాప్ కారణంగా పని ఒత్తిడి పెరుగుతోందని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాస్‌రావు ఆరోపించారు. సోమవారం సూర్యాపేట కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం కలెక్టర్ కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు గోపమ్మ, నీరజ, రాధ, ఉమాదేవి, సులోచన, నిర్మల, ఇందిర పాల్గొన్నారు.

పెన్షన్లు పెంచాలి

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు పింఛన్లు పెంచడంతోపాటు కొత్తవారికి కూడా పెన్షన్లు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం సూర్యాపేట కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నాలు పాల్గొని మాట్లాడారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

నాగారం : వర్ధమానుకోట గ్రామానికి చెందిన గంట మహాలక్ష్మి ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో ఆమెకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.56,000 సీఎంఆర్‌ఎఫ్ చెక్కును సోమవారం నాగారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండగొర్ల జనార్దన్, యలమకంటి సోమయ్య, బోయిని లింగమల్లు, కొలిపాక సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాల మహానాడు నాయకుల ముందస్తు అరెస్టు

నాగారం : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ పేరుతో మాలలకు తీవ్ర అన్యాయం చేసిందని ఆరోపిస్తూ దీనికి నిరసనగా మాల మహానాడు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం తిరుమలగిరిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి వెళుతున్న మాల మహానాడు నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో మాల మహానాడు మండల అధ్యక్షులు పెరమళ్ళ జాన్‌వెస్లీ, వేల్పుల వెంకన్న, వంపు అమృతం, బందెల శేఖర్, గోరంట్ల సామేల్, బొందకోళ్ల సురేష్, చింటూ, పెరమళ్ళ సునీల్, బోడ సుమన్, భాషమల్ల సందీప్ తదితరులు ఉన్నారు.



నాగారం పోలీస్‌స్టేషన్ ఎదుట మాల మహానాడు నాయకులు